అమృతారెడ్డి కుటుంబ సభ్యులకు రూ. లక్ష అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

నల్లగొండ రూరల్, జూన్ 9 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని దోమలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేప అమృతారెడ్డిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆయన చికిత్సకోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. దాంతో పాటు అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పట్టణ వాసి గోపీచందును, తిప్పర్తి ఎల్విటీ హోటల్ యజమాని వెంకన్నను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, కార్యదర్శి శంకర్, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

రైతు భరోసాకు నిధులు కేటాయించి విడుదల చేయాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

రామగిరి, జూన్ 9 : శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా పథకానికి నిధులు కేటాయించి రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో ఆదివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పథకంలో భాగంగా ఆగస్టులో ఏకకాలంలో రైతుల రుణాలు మాఫీ చేయాలన్నారు. ప్రస్తుతం వానకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు కొత్త రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకర్లను ఆదేశించాలని కోరారు. రైతు భరోసాతో పాటు రైతు బీమా, పంటల బీమా కూడా రాష్ట్ర ప్రభుత్వమే చేయాలన్నారు. ధరణిలో భూ సమస్యలపై రైతులు పెట్టుకున్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేసవిలో ఉపాధి పనులు చేసిన కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. అంతకు ముందు ఇటీవల మృతి చెందిన పార్టీ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు పెన్నా అనంతరామశర్మ, సీనియర్ నాయకుడు నన్నూరు అంజిరెడ్డితోపాటు ఈనాడు సంపాదకుడు చెరుకూరి రామోజీరావు మృతికి సంతాపం తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు తుమ్మల వీరారెడ్డి, డి.మల్లేశం, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

తెలంగాణ ఉదమ్యకారులకు ఇంటి స్థలం ఇవ్వాలి

● తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌కుమార్

రామగిరి, జూన్ 9: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొలుగూరి కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. నల్లగొండలోని పీఆర్‌టీయూ భవనంలో ఆదివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం ఉద్యమకారులంతా ఐక్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందించాలని, తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు, మలిదశ ఉద్యమకారులకు కూడా ప్రతి నెలా 25 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. అనంతరం మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా బొలుగూరి కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎండీ. ఖాసిం, ప్రధాన కార్యదర్శిగా అల్లే పరమేశ్, సహాయ కార్యదర్శులుగా పర్వతం వేణు, కట్ట శ్రీను, కోశాధికారిగా కట్ట రమేశ్‌తో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బొలుగూరి కిరణ్‌కుమార్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్‌టీయూ కృషి

● సంఘం జిల్లా అధ్యక్షుడు వీరరాఘవులు

రామగిరి, జూన్ 9 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎస్‌టీయూ 77 ఏండ్లుగా పని చేస్తున్నదని సంఘం జిల్లా అధ్యక్షుడు కొనకంచి వీరరాఘవులు అన్నారు. ఆదివారం నల్లగొండలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘం ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొని సంఘం పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, సరెండర్ బిల్స్, పీఆర్‌సీ, ఏరియర్స్, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయులకు అండగా నిలువాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆర్థిక కార్యదర్శి జి.విజయప్రసాద్, జిల్లా అదనపు కార్యదర్శి ఎం.రమేశ్, నాయకులు శంకరయ్య, శివలింగయ్య, రఘుపతిరెడ్డి, నిర్మల్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వీరరాఘవులు

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి

● బీసీ జేఏసీ నాయకుల డిమాండ్



బీసీభవన్ వద్ద సమావేశమైన బీసీ జేఏసీ నాయకులు

మిర్యాలగూడ, జూన్ 9: మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని బీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బీసీ భవన్ వద్ద నిర్వహించిన సమావేశంలో బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, అన్న భీమోజు నాగార్జునాచారి మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే బీసీ కులగణన చేపట్టాలన్నారు. మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు కేవలం ఒక సారి మాత్రమే బీసీ వ్యక్తి చైర్మన్ అయ్యారని, ఎక్కువ సార్లు అగ్రకులాల వారే పదవిని చేపట్టారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవిని బీసీ మహిళకు కేటాయించాలన్నారు. సమావేశంలో పగిడిమర్రి గోవర్ధన్, రాపోలు పరమేశ్, రామకృష్ణరాజు, ఈశ్వరాచారి, కవిత, సర్నాల వెంకన్నయాదవ్, జయరాజు, నరసింహ, నాగవల్లి ఉపేందర్, అశోక్, రవీదంర్, నాగభూషణం, గుడిపాటి కోటయ్య, మురళీధర్, యగేంధర్, వెంకటేశ్వర్లు, నాగేంధర్, పట్టాభి, సుబ్బారావు, హరికిషన్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా స్వస్థత కేంద్రం

● అయిటిపాములలో రూ.6 లక్షలతో ఏడాది క్రితం నిర్మాణం

● ట్రైనర్ నియామకంలో నిర్లక్ష్యం

కట్టంగూర్, జూన్ 9 : ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా ఆరోగ్య స్వస్థత కేంద్రాలు నిర్మించింది. కట్టంగూర్ మండలం అయిటిపాముల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సమీపంలో ఏడాది క్రితం రూ.6లక్షలతో స్వస్థత కేంద్రం (యోగా షెడ్) నిర్మించారు. కానీ నేటికీ శిక్షకులను నియమించలేదు. మొదట ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి వారినే యోగా గురువులుగా నియమించాలని భావించినా అది సాధ్యం కాలేదు. యోగా నేర్పించే మాస్టర్లను ప్రభుత్వం నియమించక పోవడంతో స్వస్థత కేంద్రం నిరుయోగంగా మారింది.

అయిటిపాములలో తాళం వేసి ఉన్న స్వస్థత కేంద్రం

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

● ఎమ్మెల్యే బీఎల్ఆర్

విద్యార్థులకు టీషర్ట్స్ అందిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూన్ 9 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న వేసవి హ్యాండ్‌బాల్ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఎమ్మెల్యే టీషర్ట్స్ అందించారు. శిక్షణ ఇచ్చిన కోచ్‌లను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతికి సంతాపం

రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా, జూన్ 9 : ఈనాడు పూప్స్ అధిపతి రామోజీరావు మృతి పత్రికా సమాజానికి తీరని లోటని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుందూరు వెంకట్‌రెడ్డి, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, వడ్డె సతీశ్‌రెడ్డి, వర్రా వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేశ్‌యాదవ్, సురభి రాంబాబు చేగొండి కృష్ణ, రమణారావు, కోట నాగిరెడ్డి, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

రామోజీరావు అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ : ఆదివారం రామోజీ ఫిలిం సిటీలో నిర్వహించిన రామోజీరావు అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. రామోజీరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మరణం జర్నలిజానికి, సమాజానికి తీరనిలోటని ఈ సందర్భంగా భాస్కర్‌రావు పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, నాయకులు ఉన్నారు.

నేడు దర్వేశిపురం హుండీ లెక్కింపు

నల్లగొండ సిటీ, జూన్ 9: కనగల్ మండలం దర్వేశిపురం రేణుకాఎల్లమ్మ ఆలయంలోని హుండీలను సోమవారం ఉదయం ఆలయ ప్రాగణంలో లెక్కించనున్నట్లు ఈఓ జయరామయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ చైర్మన్ అలుగుబెల్లి నరసింహారెడ్డి, అధికారుల సమక్షం లో లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, జూన్ 9 : మండల కేంద్రం శివారులోని పంజాబీ ధాబా వద్ద ఆదివారం రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబీ ధాబా వద్ద ట్రాన్స్‌జెండర్‌తో పాటు మరో వ్యక్తి జాతీయరహదారిని దాటుతుండగా గుర్తు తెలియని వాహనం వారిని ఢీకొట్టింది. దాంతో గుర్తు తెలియని వ్యక్తి(45) తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాన్స్‌జెండర్‌కు గాయాలయ్యాయి. వ్యక్తి మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ దవాఖానలోని మార్చురీకి తరలించారు. ట్రాన్స్‌జెండర్‌ను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

నార్కట్‌పల్లి, జూన్ 9 : మండలంలోని బెండలపహాడ్ గ్రామానికి చెందిన యానాల కృష్ణారెడ్డి(58) ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణారెడ్డి గ్రామంలో కౌలుకు తీసుకున్న భూమిలో విద్యుత్ మోటర్‌కు కనెక్షన్ ఇచ్చేందుకు ట్రాన్స్‌ఫార్మర్‌ను బంద్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. మృతుడి కుమారుడు జాన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీతారామచంద్రమౌళీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి, జూన్ 9 : మండల కేంద్రంలోని సీతారామచంద్రమౌళీశ్వర ఆలయ 19వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం అలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో హోమం, పుష్పార్చన, కుంకుమార్చన, పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నాయిని మాధవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, పూరె నరేశ్, బుచ్చిరెడ్డి, తేరటిపల్లి బుచ్చిరాములు, పూజారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నకిరేకల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

నకిరేకల్, జూన్ 9 : స్థానిక ఏవీఎం పాఠశాలలో 2001-2002 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పట్టణ కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 130 మంది విద్యార్థులు కలుసుకొని తాము చదువుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులకు సంబంధించిన పుస్తకాన్ని ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి ఆవిష్కరించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. రాంరెడ్డి, పి. వెంకటనారాయణ, సీహెచ్ సత్యనారాయణ, ఎస్.మురళి, ఎం. రాములు, పి. శ్రీనివాస్, కె. భిక్షమాచారి, డీవీఎన్‌రెడ్డి, బి. నర్సింహారెడ్డి, హైమవతి, సీహెచ్ గోపాల్, పి.నాగయ్య, పి.ఉప్పలయ్య, అయోధ్య, బ్రహ్మచారి, కరుణాకర్‌రెడ్డి, వెంకన్న, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మాదారం కలాన్ జడ్పీహెచ్ఎస్‌లో..

శాలిగౌరారం : మండలంలోని మాదారం కలాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గ్రామంలోని ఫంక్షన్‌హాల్లో జరుపుకొన్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ ఉపాధ్యాయులు శంకరయ్య, కృష్ణారెడ్డి, ఖాసీం, శ్రీనివాస్‌రావు, లింగారెడ్డి పాల్గొన్నారు.

త్రిపురారం జడ్పీహెచ్ఎస్‌లో..

త్రిపురారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998- 99లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఖాజా మొయినొద్దీన్, రామచంద్రయ్య, భూపాల్‌రెడ్డి, శారద, లక్ష్మీకాంతం, గయాసొద్దీన్, సోమయ్య, పూర్వ విద్యార్థులు శ్రీనాథ్, వెంకన్న, సైదులు, మల్లేశ్, దత్తాత్రేయ, హరిత, నాగలక్ష్మి, సుకన్య, జానకమ్మ, నాగరాణి, నాగమణి, ఇందిర పాల్గొన్నారు.

శాలిగౌరారం : సమ్మేళనంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

త్రిపురారం : పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, జూన్ 9 : తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని బైరవునిబండ, తక్కెళ్లపహాడ్, ఆకారం, వల్లాల, పెర్కకొండారం గ్రామాలకు సాగు నీరందించేందుకు అక్కెనపెల్లి నుంచి అసిఫ్ నెహర్ కాల్వ నిర్మాణానికి ఇప్పటికే అవసరమైన నిధులతో పాటు భూ నిర్వాసితులకు అందించేందుకు రూ.1.32 కోట్లు కూడా మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ కాల్వ నిర్మాణం పూర్తయితే ఆయా గ్రామాల్లోని 28 వేల ఎకరాలు సశ్యశ్యామలం అవుతాయన్నారు. మండలంలోని వంగమర్తి వద్ద మూసీ నది నుంచి ప్రభుత్వ అనుమతితోనే ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో తన ప్రమేయం ఏమీ లేదన్నారు. తాను రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తినని, వారికి నష్టం కలిగేలా ఇసుకను తరలిస్తే మాత్రం వెంటనే ఆపివేయిస్తానన్నారు. ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వ అవసరాలకు తరలిస్తే మాత్రం అడ్డుకోనన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇసుక రవాణాపై క్లారిటీ తీసుకొని ప్రభుత్వం అనుమతిస్తూ జారీ చేసిన జీఓ కాపీని చూపించారు. తాను రైతు సంక్షేమం కోసం ఎప్పటికీ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, అన్నెబోయిన సుధాకర్, చాడ సురేశ్‌రెడ్డి, పాదూరి శంకర్‌రెడ్డి, బండపెల్లి కొమరయ్యగౌడ్, నోముల జనార్దన్, బెల్లి వీరభద్రం, ఎర్ర చైతన్య, కట్టంగూరి సురేందర్‌రెడ్డి, చింత ధనుంజయ్య, భూపతి అంజయ్యగౌడ్, పెరుమాండ్ల నరేశ్,

పాకాల సతీశ్, పడాల రమేశ్, నిమ్మల మధుగౌడ్, గణేశ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

గ్రామ దేవతలకు పూజలు

చిట్యాల, జూన్ 9 : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆదివారం గ్రామ దేవతల పండుగ నిర్వహించారు. కోట మైసమ్మ, కట్ట మైసమ్మ, మారెమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పెద్దకాపర్తి మాజీ సర్పంచ్ కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, వెల్మినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

గార్ల చెరువు కాల్వ పునరుద్ధరణ పనులు ప్రారంభం

కాల్వ పనులను ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్

మాడ్గులపల్లి, జూన్ 9: మండలంలోని చెరువుపల్లి గ్రామంలోని గార్ల చెరువు కాల్వ పునరుద్ధరణ పనులను ఆదివారం మాజీ జడ్పీటీసీ, చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులు రూ.13 లక్షలతో కాల్వ పునరుద్ధరణ చేపడుతున్నట్లు చెప్పారు. గార్ల చెరువు నిండితే చుట్టుపక్కల నాలుగు గ్రామాల రైతులకు చెందిన 20వేల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూదిరెడ్డి సుమలతాశ్రీనివాస్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బొర్రాజు సైదమ్మాసైదులుయాదవ్, కాంగ్రెస్ నాయకులు వడ్డె సైదిరెడ్డి, పాల్వాయి సాగర్, ప్రభాకర్‌రెడ్డి, రామస్వామి, కరుణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, సతీశ్‌రెడ్డి, సత్యంరెడ్డి, శివారెడ్డి, సైదిరెడ్డి, నగేశ్, రైతులు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా లక్ష్మీనర్సింహుడి కల్యాణం

మాల్, జూన్ 9 : చింతపల్లి మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా ఆలయ 17వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం యాదాద్రి లక్ష్మీ నర్సింహ స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బాబాకు అభిషేకం, మూల మంత్ర సంపుటీకరణ, విజయ సముండేశ్వర హోమం, పూర్ణాహుతి, మహా జలాభిషేకం, సాయత్రం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరి శెట్టి వెంకటయ్య, కోశాధికారి పూరె కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమల్ల శ్రీను, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ప్రగతి విద్యార్థుల ప్రతిభ

రామగిరి, జూన్ 9 : జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. నల్లగొండలోని ప్రగతి జూనియర్ కళాశాలకు చెందిన రమావత్ రాహుల్ 207వ ర్యాంకు, ఎన్. హరిచక్రవర్తి 483, ఆకాశ్ 1390, జి.శివప్రసాద్ 5,545 ర్యాంకు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు ఎ. నరేందర్ బాబు, ఎన్. శిశిధర్‌రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేశ్‌రెడ్డి, చైర్మన్ చందా కృష్ణమూర్తి అభినందించారు.

హరిచక్రవర్తి

రమావత్ రాహుల్

క్రీడలతో మానసికోల్లాసం : ఎన్‌వీటీ

చందంపేట(దేవరకొండ), జూన్ 9 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. దేవరకొండ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంకేఆర్ డిగ్రీకళాశాల మైదానంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీలను ఎన్‌వీటీ ప్రారంభించారు. కార్యక్రమంలో మేదరి భాస్కర్, సందీప్, సలీం, అల్లరి నరేశ్, బారాజు శివ, భాస్కర్, సంజీవ, జయ రాములు, ఇక్బాల్, రాము, జగదీశ్వర్, పౌల్‌రాజు, గోపాల్, హరిబాబు, సాయి, రాజు, రమేశ్, నాగరాజు, కల్యాణ్, మహేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

క్రీడాకారులతోస్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ